తెలుగు దినపత్రిక
డైలీ రిపోర్ట్
DAILY REPORT
సంపుటి: 1 సంచిక: 59 పేజీలు: 4 ఎడిటర్ : బక్క రవీందర్ ప్రచురణ: తెలంగాణ సోమవారం 30-09-2024 వెల: 5/రూ -

తెలంగాణ ,ఆంధ్ర
విలేకరులు కావలెను
WANTED REPORTER'S
విలేకరిగా నాకు అవకాశం ఏవరైన ఇస్తే బాగుండు అనుకునేవారికి.ఆ అవకాశం మా డైలీరిపోర్ట్ తెలుగు దినపత్రిక మరియు టీవీ చానల్ మీకు ఇస్తుంది. తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న అన్ని
జిల్లలాకు, బ్యూరో లు, నియోజకవర్గాలు,మండలాల వారీగా కావలెను.
CONTACT US
www.dailyreporttelugu.com
+91 8501919707

PINK POWER RUN
29 SEPTEMBER 2024
2nd RUNNER UP
5KM

మహిళల ఆరోగ్య సంరక్షణే ధ్యేయం..

మహిళల ఆరోగ్య సంరక్షణే ధ్యేయం..

వారు బాగుంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది

'పింక్ పవర్ రన్'లో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ సిటీ/ దమహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం కూడా ఆరోగ్యంగా ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మహిళల ఆరోగ్య సంరక్షణకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (ఎంఈఐఎల్), సుధారెడ్డి ఫౌండేషన్ సంయుక్తంగా గచ్చిబౌలి స్టేడియం వద్ద నిర్వహించిన 'పింక్ పవర్ రన్'లో రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ జెండా ఊపి రన్‌ను ప్రారంభించారు. ఈ పరుగులో విజేతలను సీఎం రేవంత్ సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న మహిళలకు సంఘీభావంగా నగరవాసులు పింక్ పవర్ రన్‌లో పెద్ద సంఖ్యలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. మహిళల కోసం మరిన్ని ఆస్పత్రులను నిర్మించనున్నట్లు తెలిపారు. మహిళా సంక్షేమం, ఆరోగ్యానికి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యమిస్తుందని చెప్పారు. అందరూ కలిసికట్టుగా పనిచేస్తేనే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించగలమన్నారు. ఈ సందర్భంగా మేఘా కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ఆరోగ్యమే సంపద అన్నారు. రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పించేందుకు ఈ రన్ నిర్వహించామని, భవిష్యత్‌లో ఈ తరహా కార్యక్రమాలు మరిన్ని చేపడతామని తెలిపారు. గచ్చిబౌలి స్టేడియం నుంచి 3, 5, 10 కిలోమీటర్ల విభాగాల్లో ఈ రన్ నిర్వహించారు. విద్యార్థులు, ప్రైవేట్ సంస్థల ఉద్యోగులు, ఔత్సాహికులు.. దాదాపు 12 వేల మంది ఈ పరుగులో పాల్గొన్నారు. రన్‌లో భాగంగా గిన్నిసబుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్సులో చోటు సంపాదించేందుకు పక్షి ఆకారంలో అతి పెద్ద మానవహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, శాట్ చైర్మన్ శివసేనా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మహా మెట్రో..

116 కిలోమీటర్లు.. రూ.32 వేల కోట్లు!

- మెట్రో రెండో దశ విస్తరణ డీపీఆర్‌లో లెక్క ఖరారు
- నాగోల్-ఎయిర్‌పోర్టు అలైన్‌మెంట్‌లో స్వల్ప మార్పులు
- చాంద్రాయణగుట్ట, న్యూహైకోర్టు మీదుగా కొత్త మార్గం
- ఎయిర్‌పోర్టు నుంచి ఫోర్త్‌సిటీ వరకు 40 కి.మీ కారిడార్
- సాలార్‌జంగ్ మ్యూజియం, చార్మినార్ పేరిట మెట్రోస్టేషన్లు
- పనులన్నీ రెండో దశలోనే పూర్తికి ప్రభుత్వం నిర్ణయం
- నిర్మాణాల అనుమతి కోసం త్వరలో కేంద్రానికి డీపీఆర్

హైదరాబాద్ : హైదరాబాద్‌లోని అన్ని ప్రాంతాలకూ మెట్రో సదుపాయం కల్పించాలనే లక్ష్యంతో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం.. ఇందుకోసం రెండో దశలో సరికొత్త కారిడార్లను తీసుకొస్తోంది. ప్రధానంగా శివారు ప్రాంతాల ప్రజలు నగరానికి సులువుగా రాకపోకలు సాగించేందుకు వీలుగా వీటిని ఏర్పాటు చేస్తోంది. మొత్తంగా తొలుత నిర్ణయించిన 78.04 కిలోమీటర్లకు అదనంగా మరో 38.16 కిలోమీటర్లను పూర్తి చేయనుంది. దీంతో ఆరు కారిడార్లలో కలిపి మొత్తం 116.2 కిలోమీటర్లను రూ.32,237 కోట్ల



మీకు అండగా మేముంటాం..

- ఒక్క కాల్ చేయండి.. అరగంటలో వచ్చేస్తాం
- 'మూసీ' నిర్వాసితులకు మాజీ మంత్రి హరీశ్ భరోసా
- కొడంగల్‌లో రేవంత్ ఇల్లు రెడ్డికుంటలో ఉంది.. దాన్ని కూలుస్తారా? అని నిలదీత

2లో

మహిళా సమాఖ్యలతో బస్సులు కొనిపిస్తాం..

- వాటిని ఆర్టీసీకి అద్దెకు తీసుకుంటాం
- త్వరలో ఆర్టీసీలో ఉద్యోగ ఖాళీల భర్తీ
- దశలవారీగా 2400 ఎలక్ట్రిక్ బస్సులు
- మంత్రి పొన్నం

కరీంనగర్, లింగాలఘణపురం, రాష్ట్రంలోని మహిళా సమాఖ్యలచే బస్సులను కొనుగోలు చేయించి అద్దె ప్రాతిపదికన ఆర్టీసీకి నడిపించనున్నామని, ఆ మేరకు మెప్మాతో సంప్రదింపులు జరుపుతున్నామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆదివారం కరీంనగర్, జనగామ జిల్లా లింగాలఘణపురంలో జరిగిన కార్యక్రమాల్లోనూ, సిద్దిపేటలో మీడియాతోనూ ఆయన మాట్లాడారు. కరీంనగర్-జేబీఎస్ మార్గంలో తిరిగే 35 ఎలక్ట్రిక్ ఆర్టీసీ బస్సులను కరీంనగర్‌లో ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి, మేడిపల్లి సత్యం, సంజయ్‌కుమార్‌లతో కలిసి ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కరీంనగర్‌లో త్వరలోనే ఇదే తరహాలో

2లో

పోరాడినవారికే పట్టం

- నామినేటెడ్ ఎంపికలో లోకేశ్ ముద్ర
- కీలకంగా మారిన పాదయాత్ర అనుభవాలు
- ఒక్కో నేత గురించి 360 కోణంలో సర్వే
- విధేయత, పనిచేసినవారికే ప్రాధాన్యం
- ఒత్తిళ్లు తట్టుకున్నవారికే అవకాశం
- పార్టీ, ప్రభుత్వం, మీడియాతో పాటు సొంత నెట్‌వర్క్ నుంచీ సమాచారం
- అన్నిటినీ క్రోడీకరించిన యువ నేత
- నేతల సామర్థ్యంపై విస్తృత కసరత్తు
- వీటికి చంద్రబాబు అనుభవం తోడు
- తొలి జాబితాపై శ్రేణుల్లో సంతృప్తి

2లో

జమిలిపై ముందుకే!

- పార్లమెంటులో 3 బిల్లులు పెట్టనున్న కేంద్రం
- వీటిలో రెండు రాజ్యాంగ సవరణ బిల్లులు
- రెండో రాజ్యాంగ సవరణ స్థానిక ఎన్నికలపై..
- ఎస్ఈసీలతో సంప్రదించి ఒకే ఓటరు జాబితా
- దీనిని కనీసం సగం రాష్ట్రాలు ఆమోదించాలి

2లో

శెభాష్ తెలంగాణ!

- మొక్కలు నాటడంలో రాష్ట్ర ప్రజల చొరవ అభినందనీయం
- 'ఏక్ పేడ్.. మా కే నామ్' లక్ష్యాన్ని మించారు
- 'మన్ కీ బాత్'లో ప్రధాని అభినందనలు
- నాలుగేళ్లుగా ప్రతిరోజూ ఓ మొక్క నాటిన కేఎన్ రాజశేఖర్‌పై ప్రధాని ప్రశంసలు
- పదేళ్ల మన్ కీ బాత్‌పై మోదీ భావోద్వేగం

జమిలిపై ముందుకే!

న్యూఢిల్లీ, సెప్టెంబరు 29: లోక్‌సభలో బీజేపీకి సొంతంగా మెజారిటీ లేకపోయినా.. 'ఒకే దేశం-ఒకే ఎన్నిక'పై మోదీ ప్రభుత్వం ఏ మాత్రం వెనక్కి తగ్గడంలేదు. జమిలి ఎన్నికలను సాకారం చేసేందుకు పార్లమెంటులో మూడు బిల్లులను ప్రవేశపెట్టాలని సంకల్పించింది. వీటిలో రెండు రాజ్యాంగ సవరణ బిల్లులు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ సారథ్యంలోని అత్యున్నత స్థాయి కమిటీ చేసిన సిఫారసులను కేంద్ర మంత్రివర్గం ఇటీవల ఆమోదించిన సంగ తి తెలిసిందే. ప్రతిపాదిత మొదటి రాజ్యాంగ సవరణ బిల్లు ప్రకారం.. 'అపాయింటెండ్ డే (ప్రభుత్వం ప్రా రంభమయ్యే రోజు)'కు సంబంధించి 82ఏ అధికరణ లో కొత్తగా సబ్‌క్లాజ్ (1) చేరుస్తారు. లోక్‌సభ, అన్ని రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల అసెంబ్లీల పదవీకాలాన్ని ఒకేసారి ముగించేందుకు 82ఏలోనే సబ్‌క్లాజు (2) జోడిస్తారు. ఇక లోక్‌సభ పదవీకాలం, రద్దుకు సంబంధించి 83(2) అధికరణను సవరించి కొత్తగా సబ్‌క్లాజ్ (3), (4)లను చేరుస్తారు. రాష్ట్రాల అసెంబ్లీల రద్దు నిబంధనలూ ఇందులో ఉంటాయి.ద327అధికరణను సవరించి 'సమాంతర ఎన్నికలు' అనే పదబం?ధాన్ని జోడిస్తారు. ఈ బిల్లుకు కనీసం సగం రాష్ట్రాలు ఆమోదించాల్సిన అవసరం లేదని కోవింద్ కమిటీ సిఫారసు చేసింది. దీనిని క్యాబినెట్ ఆమోదించింది. ఇక రెండో రాజ్యాంగ సవరణకు మా త్రం కనీసం సగం రాష్ట్రాల అంగీకారం తప్పనిసరి. ఎందుకంటే ఇది స్థానిక ఎన్నికలకు సంబంధించింది. పూర్తిగా రాష్ట్ర జాబితాలోని అంశం. లోక్‌సభ/అసెంబ్లీ ఎన్నికలతో పాటు సమాంతరంగా పంచాయతీరాజ్/పురపాలక, నగరపాలక సంస్థలకూ ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ల(ఎసఈసీ)తో కేంద్ర ఎన్నికల కమిషన్ (ఈసీ) సంప్రదింపులు జరి పి అన్ని ఎన్నికలకూ ఒకే ఓటర్ల జాబితా రూపొందించడానికి ఉద్దేశించిన బిల్లు ఇది. దీనిప్రకారం 324ఏ అధికరణను కొత్తగా చేరుస్తారు. రాజ్యాంగం ప్రకారం ఈసీ, ఎస్ఈసీ వేర్వేరు వ్యవస్థలు. ఈసీ రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, లోక్‌సభ, రాజ్యసభ, అసెంబ్లీ, శాసనమండలి ఎన్నికలు నిర్వహిస్తుంది.

మీకు అండగా మేముంటాం..

హైదరాబాద్/నార్సింగ్, ప్రజలు ధైర్యంగా ఉండాలని, ఆత్మవిశ్వాసం కోల్పోవద్దని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ భవన్ తలుపులు 24 గంటలూ తెరిచే ఉంటాయని, ప్రజలు ఎప్పుడైనా వచ్చి సమస్యలు చెప్పుకోవచ్చన్నారు. ఇకపై ప్రజల ఇళ్లను రేవంత్ సేన ముట్టుకోకుండా తాము అండగా ఉంటామని, ఫోన్ చేస్తే అరగంటలో వస్తామని భరోసా ఇచ్చారు. ప్రజల ఇళ్లు కూలగొట్టాలంటే బుల్డోజర్లు ముందుగా తమను దాటి రావాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. గండిపేట మండలంలోని హైదర్షాకోట్, లంగర్‌హౌజ్‌లోని హాసీంనగర్, రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని సన్‌సిటీలో ఆదివారం ఆయన పర్యటించారు. మూసీ సుందరీకరణ నేపథ్యంలో నిర్వాసితులవుతున్న వారితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ ప్రజల బాధలు చూస్తుంటే కన్నీళ్లు ఆగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ.. హస్తం గుర్తును తీసేసి.. బుల్డోజర్ గుర్తును పెట్టుకోవాలని సూచించారు. "కొండగల్‌లోని సర్వే నంబర్ 30లో ఉన్న రెడ్డికుంటలో నువ్వు ఇల్లు కట్టుకున్నవ్.. ముందుగా దాన్ని కూలగొట్టు. ఎఫ్‌టీఎల్‌లో ఉన్న నీ తమ్ముడి ఇంటికి మాత్రం నోటీసులు ఇచ్చి వదిలేస్తావా? పేదల ఇళ్లు కూలగొడతావా? నీ తమ్ముడికో రూల్.. పేదలకో రూలా?" అని రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో కూల్చడమే తప్ప.. ఏ ఒక్క భవనమూ కట్టింది లేదని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా మూసీ సుందరీకరణ మానుకోవాలని డిమాండ్ చేశారు.

మూసీకి నీళ్లెలా తెస్తారు?

కాళేశ్వరం కూలిపోయిందని విమర్శించిన రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు అదే ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను మూసీలోకి తెస్తామనడం వింతగా ఉందని హరీశ్ పేర్కొన్నారు. గోదావరి నీళ్లను మూసీలోకి తెస్తే.. కాళేశ్వరంపై సీఎం చేసిన వ్యాఖ్యలు అబద్ధమే కదా? అని అన్నారు. మూసీ సుందరీకరణ పేరుతో ప్రజలను భయభ్రాంతులను చేయడం మానేసి, మూసీలోకి మురికి నీరు రాకుండా చెయ్యాలని సూచించారు. బీఆర్ఎస్ పాలనలో 32 ఎస్టీపీలు ఏర్పాటు చేశామని, మురుగు నీరు మూసీలోకి రాకుండా తగిన ఏర్పాట్లు చేశామన్నారు. కానీ, సుందరీకరణ పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని దుయ్యబట్టారు.

రేపు తిరుమలకు పవన్ కల్యాణ్

అమరావతి, శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వ్యవహారంపై ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. తిరుమల పర్యటనకు వెళ్లనున్నారు. అక్టోబరు 1, 2వ తేదీల్లో ఆయన తిరుమలలో పర్యటిస్తారు. మంగళవారం మధ్యాహ్నం గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో రేణిగుంట చేరుకుంటారు. అక్కడ నుంచి నేరుగా అలిపిరి వద్ద ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి పాదాల చెంతకు చేరుకుని.. అక్కడ పూజలు నిర్వహిస్తారు. అనంతరం మెట్ల మార్గంలో తిరుమల కొండ ఎక్కనున్నారు. రాత్రి 9 గంటలకు కొండపైకి చేరుకుని రాత్రికి అక్కడే బసచేస్తారు. బుధవారం ఉదయం 10 గంటల నుంచి 11 గంటల సమయంలో దీక్షా మాలతోనే స్వామివారిని దర్శించుకుంటారు. అనంతరం లడ్డూ ప్రసాద విక్రయ కేంద్రాన్ని తనిఖీ చేస్తారు. అక్కడి నుంచి వెంగమాంబ అన్నదాన సత్రానికి చేరుకుని భక్తులకు అందించే అన్న ప్రసాదాలను పరిశీలిస్తారు. అనంతరం టీటీడీ అధికారులతో సమావేశం నిర్వహిస్తారు. బుధవారం రాత్రి కూడా కొండపైనే బస చేస్తారు. ఆయన చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్ష గురువారానికి పూర్తవుతుంది.

మహా మెట్రో..

నాగోలు నుంచి శంషాబాద్ విమానాశ్రయం వరకు మొత్తం 36.6 కిలోమీటర్ల మెట్రో మార్గాన్ని నిర్మిస్తున్నారు. నాగోల్ నుంచి ఎల్‌బీనగర్ వరకు మిగిలిన 5 కిలోమీటర్లను ఇందులోనే పూర్తిచేయనున్నారు. ఎల్‌బీనగర్ దాటిన తర్వాత కర్మన్‌ఘాట్, ఒవైసీ ఆస్పత్రి, డీఆర్‌డీవో, చాంద్రా యణగుట్ట, మైలార్‌దేవ్‌పల్లి, ఆరాంఘర్, న్యూహైకోర్టు, శంషాబాద్ జంక్షన్ గుండా నేషనల్ హైవే (ఎన్‌హెచ్) మీదుగా ఈ మార్గం ఉంటుంది. కాగా, ఈ లైన్‌ను నాగోల్, ఎల్‌బీనగర్, చాంద్రాయణగుట్ట వద్ద ఉన్న అన్ని మెట్రోలైన్లకు అనుసంధానం చేస్తారు. మొత్తం 36.6 కిలోమీటర్ల పొడవు కలిగిన మార్గంలో 35 కిలోమీటర్ల వరకు ఎలివేటెడ్ కారిడార్ (ఆకాశమార్గం) ఉంటుంది. మిగిలిన 1.6 కిలోమీటర్ల మార్గం భూగర్భంలో రానుంది. శంషాబాద్ దాటిన తర్వాత భూగర్భస్టేషన్‌గా ఎయిర్‌పోర్టు స్టేషన్ వస్తుంది. మొత్తం ఈ మార్గంలో 24 మెట్రోస్టేషన్లు ఉంటాయి.

మొదటి దశలోని కారిడార్-3 (నాగోలు-రాయదుర్గ్)కి అనుసంధానంగా దీనిని నిర్మిస్తున్నారు. రాయదుర్గ్ స్టేషన్ తర్వాత బయో డైవర్సిటీ జంక్షన్, ఖాజాగూడ రోడ్డు, నానక్‌రామ్‌గూడ జంక్షన్, విప్రో సర్కిల్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ మీదుగా కోకాపేట నియోపోలీస్ వరకు నిర్మించనున్నారు. ఇది పూర్తిగా ఎలివేటెడ్ కారిడార్‌లో ఉంటుంది. ఇందులో దాదాపు 8 స్టేషన్లు ఉంటాయి. జేబీఎస్ నుంచి ఎంజీబీఎస్ వరకు ఇప్పటికే ఉన్న కారిడార్-2కు పొడిగింపుగా దీనిని నిర్మించనున్నారు. ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు మొత్తం 7.5 కిలోమీటర్ల లైన్ ఉంటుంది. ఇది పాతబస్తీలోని మండిరోడ్ మీదుగా దారుల్‌షిఫా జంక్షన్, శాలిబండ జంక్షన్, ఫలక్‌నుమా మీదుగా చాంద్రాయణగుట్ట వరకు వెళ్తుంది. ఈ కారిడార్‌లోని సాలార్‌జంగ్ మ్యూజియం, చార్మినార్ మెట్రో మార్గానికి కేవలం 500 మీటర్ల దూరంలో ఉన్నాయి. దీంతో ఆయా ప్రాంతాల చారిత్రక ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని వాటి పేర్లపైనే స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం దారుల్‌షిఫా జంక్షన్ నుంచి శాలిబండ జంక్షన్ మధ్య ఉన్న 60 అడుగుల రోడ్డును, శాలిబండ జంక్షన్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు ఉన్న 80 అడుగుల రోడ్డును ఏకరీతిగా 100 అడుగులకు విస్తరించనున్నారు. స్టేషన్ ఉండే ప్రాంతాల్లో మాత్రం రోడ్డును 120 అడుగులకు విస్తరించనున్నారు. కాగా, రోడ్డు విస్తరణ, మెట్రో అలైన్‌మెంట్‌కు సంబంధించి దాదాపు 1100 ఆస్తులను సేకరించనున్నారు. ఇందులో 400 ఆస్తులకు ఇప్పటికే నోటిఫికేషన్లు జారీ చేశారు. మిగిలిన ఆస్తులు పురోగతిలో ఉన్నాయని, ఈ మార్గంలో దాదాపు 103 మతపరమైన, వారసత్వ, ఇతర సున్నితమైన నిర్మాణాలున్నాయని అధికారులు తెలిపారు. వాటికి తగిన ఇంజినీరింగ్ పరిష్కారాలు, మెట్రో పిల్లర్ స్థానాల సర్దుబాటు ద్వారా ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ మార్గంలో దాదాపు 6 స్టేషన్లు వస్తాయని, పూర్తిగా ఎలివేటెడ్‌గా నిర్మిస్తామని చెప్పారు. ముంబయి జాతీయ రహదారిపై కారిడార్-1 (ఎల్‌బీనగర్-మియాపూర్)కు అనుసంధానంగా మియాపూర్-పటాన్‌చెరు మార్గాన్ని నిర్మించనున్నారు. ప్రస్తుతం ఉన్న మియాపూర్ మెట్రోస్టేషన్ నుంచి పనులను ప్రారంభించి పటాన్‌చెరు వరకు 13.4 కిలోమీటర్ల మార్గాన్ని చేపట్టనున్నారు. ఈ లైన్ ఆల్విన్ క్రాస్‌రోడ్డు, మదీనాగూడ, చందానగర్, బీహెచ్‌ఈఎల్, ఇక్రిశాట్ మీదుగా వెళుతుంది. దీనిని పూర్తిగా ఎలివేటెడ్ గా నిర్మించనున్నారు. ఇందులో దాదాపు 10 స్టేషన్లు రానున్నాయి.

శెభాష్ తెలంగాణ!



న్యూఢిల్లీ, లక్ష్యాన్ని మించి మొక్కలు నాటిన తెలంగాణ ప్రజలపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలు కురిపించారు. 'ఏక్ పేడ్ మా కే నామ్' (అమ్మ పేరిట ఒక మొక్క) కార్యక్రమంలో భాగంగా రికార్డు స్థాయిలో మొక్కలు నాటారని పేర్కొంటూ రాష్ట్ర ప్రజలకు అభినందనలు తెలిపారు. దేశ ప్రజల్ని ఉద్దేశించి రేడియోలో మోదీ మాట్లాడే 'మన్ కీ బాత్' తాజా ఎపిసోడ్ ఆదివారం ప్రసారమైంది. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రారంభించిన 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమాన్ని ఈ సందర్భంగా మోదీ ప్రస్తావించారు. ప్రజల భాగస్వామ్యానికి ఈ కార్యక్రమం చక్కని ఉదాహరణని, ఎంతోమందికి స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు. తెలంగాణకు చెందిన కేఎన్ రాజశేఖర్ గురించి ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ.. పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా ఆయన నాలుగేళ్లుగాప్రతి రోజు ఒక మొక్క నాటారని, రాజశేఖర్‌కు ఉన్న నిబద్ధత తనతోసహా అందరినీ ఆశ్చర్య పరుస్తుందని మోదీ తెలిపారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని రాజశేఖర్ ఒక ఉద్యమంలాగా, కఠినమైన వ్రతంలా నిర్వహించారని కొనియాడారు. ఈ ఏడాది ప్రమాదానికి గురైన తర్వాత కూడా ఆయన తన దృఢ సంకల్పాన్ని వదలకపోవడం అత్యంత గొప్ప విషయని ప్రశంసించారు. రాజశేఖర్‌కు హృదయపూర్వకంగా అభినందనలు తెలిపారు. తెలంగాణ, ఉత్తరప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలు లక్ష్యానికి మించి మొక్కలు నాటి సరికొత్త రికార్డు సష్టించాయని మోదీ తెలిపారు. బుధవారం నాటికి దేశవ్యాప్తంగా 80 కోట్ల మొక్కలు నాటడం ద్వారా లక్ష్యాన్ని సాధించామని కేంద్ర పర్యావరణ శాఖ తెలిపిందని గుర్తు చేశారు. ప్రజలు మసాలా వార్తలు, నెగెటివ్ విషయాల పట్ల మాత్రమే ఎక్కువ ఆసక్తి చూపుతారన్న అభిప్రాయాన్ని మన్ కీ బాత్ తప్పని నిరూపించిందని మోదీ పేర్కొన్నారు. పాజిటివ్ వార్తలు, స్ఫూర్తిదాయక కథనాలనే ప్రజలు ఇష్టపడతారని అది నిరూపించిందన్నారు. మన్ కీ బాత్‌కు పదేళ్లు పూర్తయ్యాయని గుర్తు చేస్తూ.. తాజా ఎపిసోడ్‌తో తాను భావోద్వేగానికి గురవుతున్నానన్నారు. ఇటీవల తన అమెరికా పర్యటనలో ఆ దేశ ప్రభుత్వం భారత్‌కు చెందిన పలు ప్రాచీన కళాఖండాలను తనకు తిరిగి అప్పగించిందని, వీటిలో కొన్ని 4,000 ఏళ్ల కిందటివని మోదీ తెలిపారు. దేశంలో పట్టణాల అభివృద్ధిపై గత ప్రభుత్వాలకు ఒక ప్రణాళిక ఉండేది కాదని, అందుకే ఆ పాత పని సంస్కృతిని తాను విడిచిపెట్టానని మోదీ తెలిపారు. మహారాష్ట్రలో రూ.11,200 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని ఆదివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వాల తాలూకు పని సంస్కృతి కొనసాగి ఉంటే పుణె మెట్రో ఫేజ్-1 వంటి ప్రాజెక్టులు అమలయ్యేవి కావన్నారు.

మహిళా సమాఖ్యలతో బస్సులు కొనిపిస్తాం..

ఎలక్ట్రిక్ (EV) బస్సుల ప్రారంభోత్సవ వేడుక

(మొదటి పేజీ తరువాయి)

మరో 39 బస్సులను సంస్థ వాడకంలోకి తెస్తుందన్నారు. అలాగే, నిజామాబాద్‌కు 67, వరంగల్‌కు 86, సూర్యాపేటకు 52, నల్లగొండకు 65, హైదరాబాద్‌కు 74 ఈ తరహా బస్సులు అందుబాటులోకి వస్తాయన్నారు. కాలుష్యరహిత సమాజం కోసం హైదరాబాద్ ఓఆర్ఆర్ లోపల ఎలక్ట్రిక్ బస్సులు నడపాలన్న సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు దశలవారీగా 2400 బస్సులను కొనుగోలు చేసేందుకు సంస్థ కసరత్తు చేస్తున్నదని తెలిపారు. అలాగే, మహాలక్ష్మి పథకంతో పెరిగిన రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను కొనుగోలు చేసేందుకు ఆర్టీసీ ప్రణాళికలు రూపొందిస్తున్నదని చెప్పారు. కొత్త బస్సులకు సరిపడా ఉద్యోగ ఖాళీలను త్వరలోనే భర్తీ చేస్తామని, ఇప్పటికే 3035 పోస్టుల నియామక ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. 2013 బకాయిలకు సంబంధించిన బాండ్ల డబ్బును కండక్టర్లు, డ్రైవర్లకు సంస్థ చెల్లించిందని, దసరాలోపు మిగతా ఉద్యోగుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామన్నారు. మూసీ పరివాహక ప్రాంతంలో అక్రమంగా నిర్మించిన ఇళ్లను మాత్రమే తొలగిస్తున్నామని, నివాసితులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు కేటాయిస్తున్నామని మంత్రి పొన్నం తెలిపారు. ఈ విషయంలో ప్రభుత్వం ఎవరినీ ఇబ్బంది పెట్టడం లేదని, ఎక్కడా బలవంతంగా ఇళ్లను కూల్చడం లేదని స్పష్టం చేశారు. కానీ, ప్రతిపక్షాలు కావాలనే సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నాయని విమర్శించారు. వీలైనంత త్వరలో రాష్ట్రంలో నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తామని, ఇందులో పార్టీ సీనియర్లకు న్యాయం చేస్తామని అన్నారు. రాష్ట్రంలో కోర్టు తీర్పుకనుగుణంగా రిజర్వేషన్ల ప్రక్రియను చేపట్టేందుకు వేగవంతంగా కులగణన చేపట్టిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు ప్రభుత్వం ముందుకు సాగుతుందని మంత్రి పొన్నం చెప్పారు.

పోరాడినవారికే పట్టం

అమరావతి: ఇటీవల జరిగిన నామినేటెడ్ పోస్టుల భర్తీ కూటమి పార్టీల శ్రేణులకు సంతృప్తి కలిగించింది. ప్రధానంగా టీడీపీ కార్యకర్తల నుంచి సర్వత్రా ప్రశంసలు అందుకుంటోంది. ఈ పదవుల భర్తీలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మానవ వనరుల అభివృద్ధి, ఐటీ శాఖల మంత్రి లోకేశ్ ముద్ర స్పష్టంగా కనిపిస్తోందని అంటున్నారు. పార్టీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో జగన్ ప్రభుత్వ తప్పుడు కేసులు, వేధింపులను ఎదుర్కొని నిలబడి.. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన నేతలకు నామినేటెడ్ పోస్టుల్లో న్యాయం జరిగిందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ భర్తీకి సంబంధించి లోకేశ్ బృందం విస్తృతంగా కసరత్తు చేసింది. ప్రతిపక్షంలో ఉండగా కష్టనష్టాలకోర్చి.. ఎన్నికల్లో పార్టీని విజయపథంలో నడిపిన నేతలు, శ్రేణులకు పదవులు నజరానాగా అందించారు. అధికారంలోకి వచ్చాక కొందరు నాయకుల సిఫారసులతో అనేక మంది నామినేటెడ్ పదవుల కోసం ప్రయత్నించారు. అయితే ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బాగా పనిచేసినవారికే ప్రాధాన్యమివ్వాలని భావించిన లోకేశ్ బృందం కొన్ని మార్గాలను అవలంబించింది. గత ఐదేళ్లలో ఏ నియోజకవర్గంలో ఎవరు ఎలా పనిచేశారు.. ప్రభుత్వ ఒత్తిళ్లను తట్టుకుని పనిచేసిన వారెవరు.. దాడులకు గురైన వారెవరు.. కేసులు ఎదుర్కొంటున్నవారెవరు.. అనేవి పరిగణనలోకి తీసుకుని సమాచారం సేకరించారు. పార్టీ నుంచి, ప్రభుత్వం నుంచి, మీడియా, సొంత నెట్‌వర్క్ నుంచి కూడా సమాచారం తెప్పించుకుని.. అన్నీ క్రోడీకరించి.. కష్టకాలంలో నమ్మినబంట్లుగా ఉన్నవారినే అందలం ఎక్కించారు. దీనికి తోడు లోకేశ్ తన పాదయాత్ర సందర్భంగా వివిధ నాయకు 2019 ఎన్నికల తర్వాత టీడీపీ డీలా పడిపోయింది. కేడర్‌లో నిస్సత్తువ ఆవరించింది. 2019-24 మధ్య ప్రత్యక్ష నరకం చవిచూసింది. తీవ్ర అణచివేతకు గురైంది. ఇంతటి నిర్బంధంలో నేనున్నానంటూ తెగించి.. అనేక ప్రతిబంధకాలు, రాజ్యహింసకు ఎదురొడ్డి లోకేశ్ యువగళం పాదయాత్రకు శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలోని యువ నాయకులంతా లోకేశ్ వెంట నడిచారు. పాదయాత్రలో లాఠీ దెబ్బలు తిన్నా జంకలేదు. 226 రోజులు.. 3,132 కిలోమీటర్లు ఎన్నో కష్టనష్టాల కోర్చి తిరిగారు. పాదయాత్ర మొదలైనప్పుడు టీడీపీ శ్రేణులు తీవ్ర నిస్పృహలో ఉన్నాయి. అది ముగిసేనాటికి సమరోత్సాహంతో నిలబడ్డాయి. ఎన్నికల్లోనూ కలబడ్డాయి. ఫలితంగా కూటమి ఘనవిజయం సాధించింది. టీడీపీ గతిని మలుపు తిప్పిన ఈ పాదయాత్రలో జగన్ కుయుక్తులను తట్టుకుని తన వెన్నంటి నిలబడిన వారందరినీ లోకేశ్ గుర్తుంచుకున్నారు. అలాగే పొత్తులో భాగంగా టికెట్లు త్యాగం చేసి పార్టీ పట్ల వీరవిధేయత కనబరచినవారందరినీ అందలం ఎక్కించారు. నమ్మినవారి కోసం నిలబడ్డారు. కష్ట సమయాల్లోనూ, క్లిష్ట పరిస్థితుల్లోనూ పార్టీ గీత దాటని వారికి సముచిత గౌరవం కల్పించారు. టీడీపీని అంటిపెట్టుకుని అత్యంత విధేయత, అంకితభావం, చిత్తశుద్ధితో పనిచేసిన వారికి ప్రాధాన్యమిచ్చారు. కొందరు అతి సామాన్యులకు కూడా పదవులు వరించాయంటే పార్టీ పట్ల వారి విధేయతే కారణం. మొన్నటి ఎన్నికల్లో కొత్తవారికి.. అందునా 40, 45 ఏళ్లలోపు వారికి ఎక్కువ ఎమ్మెల్యే సీట్లు ఇచ్చి గెలిపించుకున్నారు. మంత్రివర్గ కూర్పులోనూ సంచలనాలు చోటుచేసుకున్నాయి. మొదటిసారి ఎమ్మెల్యేలైన వారికీ మంత్రి పదవులు కట్టబెట్టారు. ఇది విధేయతకు లోకేశ్ కట్టిన పట్టమని టీడీపీ శ్రేణులు అంటున్నాయి. క్షేత్ర స్థాయి కేడర్‌కు సానుకూల సంకేతాలు వెళ్లాయంటున్నారు. ఆశావహుల నుంచి తప్ప ఇంకెవరి నుంచీ అసంతృప్తి రాలేదు. 20 మంది చైర్మన్లు, ఒక వైస్ చైర్మన్ పోస్టుల్లో ఏడుగురు బీసీలు, ఇద్దరు ఎస్సీలు, ఒకరు ఎస్టీ, ఒకరు ముస్లిం మైనారిటీకి చెందిన వారున్నారు. ఇటీవల ఎన్నికల్లో పొత్తుల కారణంగా టికెట్ దక్కని వారికి సరైన స్థానం కల్పించడం కిందిస్థాయిలో పార్టీపై మరింత నమ్మకాన్ని పెంచింది.

ఫాసిజం వైపు పాలకులు

కవులు ప్రతిపక్షంగా ఉండాలి..

ప్రభుత్వాలకు భయం లేకుంటే చైతన్యం ఖతం...

సాహిత్యంలో వస్తు దారిద్ర్యం పోవాలి

సాహిత్యకారుడు , పత్రికా సంపాదకులు కే. శ్రీనివాస్

సిద్ధిపేట , సెప్టెంబరు 29 , (డైలీ రిపోర్ట్) : దేశం ఫాసిజం వైపు పోతుందని ప్రముఖ సాహిత్యకారులు , పత్రికా సంపాదకులు కే .శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని విపంచి కళా ఆడిటోరియం (గద్దర్ ప్రాంగణం) లో ఆదివారం మంజీర సంఘం 38వ వార్షికోత్సవ వేడుకల్లో ఆయన ప్రారంభ ఉపన్యాసం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అప్రకటిక సంక్షోభం నడుస్తుందని , ఉద్రిక్తతలు పెరుగుతున్నాయని , జాతీయ ఉద్యమ విలువలు కనుమరుగవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్వేషాలు పెరుగుతున్న పరిస్థితుల్లో ఆధునిక భారతాన్ని నిర్మించడం అనివార్యమన్నారు. 2014 తర్వాత తెలంగాణ ప్రజల ఆకాంక్షల పట్ల కవులు , రచయితలు , కళాకారులు తమ కలాలకు , గళాలకు పదును పెట్టాల్సిందని సూచించారు. పాలకులు మారుతున్నప్పటికీ మార్పు కోసం కవులు ప్రతిపక్షంగా వ్యవహరించాలని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వాల్లో తెలంగాణ అస్తిత్వ వాసనలు లేవన్నారు. తెలంగాణ ఆత్మగౌరవం కోసం జరిగిన ప్రాణ త్యాగాలకు విలువ ఉండాలన్నారు. ఇప్పటికీ రెండు తెలుగు రాష్ట్రాల్లో అంతరాలు ఉన్నాయని చెప్పారు. తెలంగాణ వారు దిగువ స్థాయిలో ఉన్నారని పేర్కొన్నారు. సమస్యల మూలాలను శోధించి పరిష్కారాలను వెదకాలని అన్నారు. తెలంగాణ లో అసమానతలు, ప్రజా ఆరోగ్యము , గ్రామీణ ప్రాంతాల్లోని ఉపాధులు ఆందోళన కలిగిస్తున్నట్లు చెప్పారు . రాజకీయ , సామాజిక , ఆర్థిక రంగాల్లో తెలంగాణ తనం ఉండాలన్నారు. సమిష్టి తత్వం పెంచుకోవాలన్నారు.

మేల్కొంటేనే మనుగడ

అవాంఛనీయ పరిస్థితులు కమ్ముకుంటున్న నేపథ్యంలో కవులు , రచయితలు మేలుకోవాలని , పాలకులను మేలుకొలపాలని కే. శ్రీనివాస్ సూచించారు. సాహిత్యంలో వ్యక్తీకరణ , సృజనాత్మకత బాగున్నప్పటికీ వస్తు దారిద్య%శీ% ఉన్నదని అన్నారు .భయం లేని పాలకులు అన్ని రకాల చైతన్యాన్ని హరిస్తారని హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమానికి పాలకులు భయపడాల్సిన పరిస్థితులు తీసుకురావాలని సూచించారు . ఇప్పుడు సర్కార్ పై చేయిగా ఉంటుందని తెలిపారు. తెలంగాణ ఆత్మ మంజీరా , మూసి లాంటి ఉప ఉపనదుల్లో ఉందన్నారు. మరసం ఉపనదిగా ప్రారంభమై మహానదిగా పురోగమిస్తుందని ప్రశంసించారు .ప్రత్యేక రాష్ట్ర అవతరణ కాంక్షను జ్వలింపజేసిన మంజీరా రచయిత సంఘం ఇప్పుడు మరింత బాధ్యతగా తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే విధంగా పురోగమించాలని సూచించారు .మాజీ శాసనసభ్యులు , తెలంగాణ ధూంధాం సారథి రసమయి బాలకిషన్ మాట్లాడుతూ ఆలోచనలకు పదును పెట్టాల్సిన సమయం ఆసన్నమైంది అన్నారు గోసతో వచ్చిన తెలంగాణను రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. టీఎన్జీవో రాష్ట్ర పూర్వ అధ్యక్షులు దేవి ప్రసాద్ మాట్లాడుతూ భావితరాలకు మరసం కరదీపికగా వర్ధిల్లాలని కోరారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ మాట్లాడుతూ మరసం కవులు ,కళాకారులు , రచయితలు జర్నలిస్టులను తయారు చేసిందని చెప్పారు. ఈ సంక్షోభ సమయంలో క్రియాశీలక పాత్ర పోషించాలని కోరారు. తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాలేశ్వరం శంకరం మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలకు బాసటగా నిలవాలని పిలుపునిచ్చారు. సభకు అధ్యక్షత వహించిన మనసం అధ్యక్షులు రంగాచారి మాట్లాడుతూ 37 వసంతాల నుంచి సాహిత్య సృజనకు పరిమితం కాకుండా ప్రజా ఉద్యమాలను పర్వత తొక్కిస్తున్న తమ సంఘం మరింత బాధ్యతగా పనిచేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా టి ఎన్జీవోల సంఘం అధ్యక్షులు పరమేశ్వర్, మనసం ప్రధాన కార్యదర్శి సిద్దంకి యాదగిరి , టి పి టి ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుపతిరెడ్డి , తోట అశోక్ తదితరులు ప్రసంగించారు.

పుస్తకాల ఆవిష్కరణ

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ శ్రీనివాస్ రచించిన జయ జయహే తెలంగాణ పాటల పుస్తకం , మరసం కవులు రచించిన జోట పాటలు కవితా సంకలనాన్ని , సిద్ధంకి యాదగిరి కథ మూడు గుడిసెల పల్లె పుస్తకాన్ని ప్రధాన అతిథులు కే శ్రీనివాస్ నందిని సిద్దారెడ్డి దేశపతి శ్రీనివాస్ విరాహాత్ అలీ లు ఈ సందర్భంగా ఆవిష్కరించారు. అంతకుముందు మదర్ మంజీరా రచయితల సంఘం పతాకాన్ని సంఘ అధ్యక్షులు రంగాచారి ముఖ్య అతిథులు అందరూ ఆవిష్కరించారు సందర్భంగా ప్రజా కళలు , వర్ధిల్లాలి , ప్రజా కవులు , రచయితలు , జర్నలిస్టులు , కళాకారులు వర్ధిల్లాలని నినాదాలు మార్మోగాయి.

డిజిటల్ మీడియా సమస్యలు పరిష్కరించాలి

డిజిటల్ మీడియాలో పనిచేస్తున్న వారిని జర్నలిస్టుగా గుర్తించాలి.

ప్రతి డిజిటల్ మీడియా జర్నలిస్టులకు అక్కడేషన్ కార్డు ఇవ్వాలి.

మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి.

డి యం జె యు రాష్ట్ర సహాయ కార్యదర్శి కాడిగల్ల ప్రవీణ్ కుమార్.

శంకర్ పల్లి సెప్టెంబర్ 29(డైలీ రిపోర్ట్):ఆదివారం శంకర్ పల్లి స్థానిక అతిథి గృహంలో డి యం జె యు నాయకుల సమావేశం జరిగింది. త్వరలో డి యం జె యు మండల నూతన కార్యవర్గం ఎన్నిక జరుగుతుందని రాష్ట్ర సహాయ కార్యదర్శి కాడిగల్ల ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం పెరిగాక సామాజిక మాధ్యమాలలో మార్పులు వచ్చాయి. ఒకప్పుడు ప్రింట్ మీడియా ఆ తర్వాత ఎలక్ట్రానిక్ మీడియా, ప్రస్తుతం డిజిటల్ మీడియా అనివార్యం అయింది. ఇప్పుడున్న పరిస్థితుల దృష్ట్యా ఎప్పటి సమాచారాన్ని అప్పుడే ప్రజలు తెలుసుకుంటున్నారు. డిజిటల్ మీడియా అవసరం అందరికి తెలిసిందే గతంలో ప్రింట్ %డ% ఎలక్ట్రానిక్ మీడియాలో పని చేసిన జర్నలిస్టులు వారి వ్యక్తిగత పరిస్థితుల దృష్ట్యా ఇప్పుడు డిజిటల్ మీడియా వైపు పరుగులు తీస్తున్నారు. ఎన్నో కష్ట నష్టాలను భరిస్తూ డిజిటల్ మీడియాలో రిపోర్టింగ్ చేస్తున్న వారిపై దాడులు చేస్తూ డిజిటల్ మీడియాను చులకనగా చూస్తున్నారు. ఈ రోజు డిజిటల్ మీడియా ప్రాముఖ్యత సంతరించుకుంది. సాటిలేట్ మీడియాకు కూడా అనివార్యంగా డిజిటల్ మీడియా అవసరం ఏర్పడింది. నిరంతర వార్తలు కవర్ చేస్తూ డిజిటల్ మీడియాలో టెలికాస్టింగ్, పబ్లిషింగ్ చేస్తున్న వారందరిని ప్రభుత్వం మీడియా అకాడమి మరియు ఐ%డ%పిఆర్, డి పి ఆర్ ఓ లు గుర్తించి డిజిటల్ మీడియాలో పని చేస్తున్న వారిని జర్నలిస్టులుగా గుర్తించి అక్రిడేషన్ కార్డు ఇవ్వాలని, అలాగే జర్నలిస్టుల భద్రత కోసం మీడియా కమీషన్ ఏర్పాటు చేయాలని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో డి యం జె యు నాయకులు రాజేశ్ గౌడ్, దుర్గ ప్రసాద్, మైపాల్ రెడ్డి, పరమేష్, సునిల్ గౌడ్, ఆనంద్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

దేశ అభివృద్ధి కోసం బిజెపి సభ్యత్వం తీసుకోవాలి

మండల బిజెపి వైస్ ప్రెసిడెంట్ బండమీద వెంకటేష్

శంకర్పల్లి, సెప్టెంబర్ 29 (డైలీ రిపోర్ట్): శంకర్పల్లి మండల పరిధి మోకిలా గ్రామంలో బీజేపీ పార్టీ సభ్యత్వం కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. పార్టీ ఇంచార్జ్ బండమీది వెంకటేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ప్రతి ఇంటి దాకా చేరింది. ప్రజల సమస్యలను తెలుసుకుని వారికి ధైర్యాన్ని ఇవ్వడం, బీజేపీ కృషిని అందరికీ చేరువ చేయడం ముఖ్య ఉద్దేశం. వెంకటేష్ మాట్లాడుతూ, ప్రతీ గ్రామంలో సభ్యులు కలిసి కృషి చేసి, బీజేపీ సభ్యత్వ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమం రాజకీయ ప్రతిపత్తిని పెంచడమే కాకుండా, గ్రామస్థాయిలో ప్రజల మధ్య బంధాన్ని మెరుగు పరచడంలో కీలకమైన దశగా నిలిచింది .ఈ కార్యక్రమంలో, బీజేపీ చేవెళ్ల అసెంబ్లీ కన్వీనర్ ప్రతాప్ రెడ్డి, శంకర్పల్లి మండల అధ్యక్షుడు రాములు గౌడ్, సీనియర్ నాయకులు వెంకటేష్ బద్దం రాంరెడ్డి మైసయ్య ,అశోక్ ,రాజు ,శ్రీకాంత్ ,వినయ్ ,మల్లేష్ , నర్సింలు వంటి ప్రముఖులు పాల్గొన్నారు.

స్టార్ మోటార్ డ్రైవింగ్ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న యువనాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్

పటాన్చెరు ,సెప్టెంబర్ 29 (డైలీ రిపోర్ట్): పటాన్ చెరు నియోజకవర్గంలోని వెలిమెలలో స్టార్ మోటార్ డ్రైవింగ్ స్కూల్ ను ఎం డి ఆర్ ఫౌండేషన్ కో - ఫౌండర్, బీఆర్ఎస్ యువనాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ సంస్థ నిర్వాహకులు షబ్బీర్ కి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. సంగారెడ్డి జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఉండే క్రైమ్ బ్రాంచ్ సిఐ రవి తో కలిసి స్టార్ మోటార్ డ్రైవింగ్ స్కూల్ విజయవంతంగా నడవాలని ఆయన ఆకాక్షించారు.

Four
Training
SIGNS RECOGNITION
MOTOR DRIVING SCHOOL

సామాజిక సేవలో అందరు భాగస్వాములు అవ్వాలి

- పటాన్ చెరు సీఐ ప్రవీణ్ రెడ్డి ● పేదలకు అందుబాటులో వైద్యం
- అమేధ హాస్పిటల్స్ డైరెక్టర్ రాజేంద్ర ● బడుగు జీవులకు ఖరీదైన వైద్యం
- సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య ● సామాజిక సేవలు విస్తరిస్తాం
- మంజీరా విజ్ఞాన్ కేంద్రం (ఎంవికె) కన్వీనర్,కో కన్వీనర్ అర్జున్,అబ్దుల్ బాసిత్
- అమేధ హాస్పిటల్స్ సౌజన్యంతో,మంజీరా విజ్ఞాన్ కేంద్రం (ఎంవికె) సిఐటియు ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

అమేధ హాస్పిటల్స్
పటాన్‌చెరు వారి సౌజన్యంతో
ఉచిత మెడికల్ క్యాంప్
29-09-2024 (ఆదివారం)
9030663066, 9573738080
(MVK)
CITU

పటాన్ చెరు డైలీ రిపోర్ట్: నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ప్రతి ఒక్కరు ఏదో ఒకరకంగా సామాజిక సేవలో భాగస్వాములు అవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని, సేవా కార్యక్రమాలతోనే సంతృప్తి ఉంటుందని పటాన్ చెరు సీఐ ప్రవీణ్ రెడ్డి అన్నారు. ఆదివారం పటాన్ చెరు పట్టణంలోని శ్రామిక్ భవన్ లో అమేధ హాస్పిటల్స్ సౌజన్యంతో మంజీరా విజ్ఞాన్ కేంద్రం (ఎంవికె) సిఐటియు ఆధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ సందర్భంగా అమేధ హాస్పిటల్స్ యజమాన్యం వందమందికి పైగా పలు రకాల వైద్య సేవల తోపాటు ఉచిత మందులు, టెస్టులు నిర్వహించారు. అవసరమైన వారికి హాస్పిటల్ కి రెఫర్ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పటాన్ చెరు సీఐ ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతు పట్టణ ప్రాంతాలలో కొంతమేర వైద్యం అందుబాటులో ఉన్నప్పటికీ రూరల్ ఏరియాలో అవగాహన లేమితో ప్రజలు ప్రీ డయాబెటిక్, డయాబెటిక్ వంటి రోగాల బారిన పడుతు లక్షల రూపాయలు ఖర్చు చేసుకుంటున్నారని సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా ఇలాంటి క్యాంపులు ఏర్పాటు చేయటంతో పాటు వారిలో అవగాహన తో పాటు చైతన్య పరచలాని సూచించారు. అమేధ హాస్పిటల్స్ డైరెక్టర్ రాజేంద్ర మాట్లాడుతు పటాన్ చెరు పట్టణంలో హాస్పిటల్ పెట్టిన రోజు నుంచి కార్మికులు,పేద, మధ్యతరగతి వాళ్లకు కమర్షియల్ ఆలోచన తో కాకుండా తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు చెప్పారు. ఇక ముందు కూడా సామాజిక సేవ కార్యక్రమంలో మేము భాగస్వాములు అవుతామని గ్రామాలలో అందరి సహాయ సహకారాలతో ఇలాంటి మెడికల్ క్యాంపులు నిర్వహిస్తామన్నారు. సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు, ఎంవికే ఫౌండర్ రాజయ్య మాట్లాడుతు ప్రైవేటు హాస్పిటల్ వైద్యం అంటేనే ఖరీదైనదిగా భావిస్తున్న ఈ రోజుల్లో అన్ని సదుపాయాలతో 24 గంటలు వైద్య సేవలు అందిస్తూ అట్టడుగు బడుగు జీవులలో వెలుగు నింపుతున్న అమేధ హాస్పిటల్స్ యజమాన్యాన్ని అభినందించారు.మంజీరా విజ్ఞాన్ కేంద్రం (ఎంవికె) కన్వీనర్,కో కన్వీనర్ అర్జున్,అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ మా సంస్థ సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరింతగా విస్తరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ధనంజయ్,రాజశేఖర్, చిరంజీవి, సిఐటియు నాయకులు వాజిద్ అలీ, పాండురంగారెడ్డి నాగేశ్వరరావు, అర్జున్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరామర్శించిన బలరాం జాదవ్

అదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో: బజారుహత్నూర్ మండలం వర్ధమన్నూర్ గ్రామానికి చెందిన ఆరేల్లి రాకేష్(25) అనే యువకుడు చనిపోయారని విషయం తెలుసుకున్న రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ వారి ఊరికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి చనిపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. చేతికి వచ్చిన కొడుకు చనిపోయారని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు అయ్యారు, వారినీ ఓదార్చి ధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో. మాజీ సర్పంచ్ అల్లంరాజు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేష్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే తలసాని

హైదరాబాద్: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తం రెడ్డి మృతి పట్ల మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ సంతాపం తెలిపారు. కొండాపూర్ లోని ఉత్తమ్ కుమార్ రెడ్డి నివాసానికి వెళ్లి పురుషోత్తం రెడ్డి పార్థీవ దేహం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని పరామర్శించి తన ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. కాగా, హైదరాబాద్ లోని మహాప్రస్థానం శ్మశాన వాటికలో ఈ రోజు పురుషోత్తం రెడ్డి అంత్యక్రియలను నిర్వహించనున్నారు.విషయం తెలుసుకున్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, కాంగ్రెస్ నేతలు పురుషోత్తం రెడ్డి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి స్వస్థలం ప్రస్తుత సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలంలోని తాటిపాముల పురుషోత్తంరెడ్డి మరణంతో గ్రామంలో విషాదం నెలకొంది.

భాగమతి మళ్లీ రానుందా?

అందంతో, అభినయంతో అందరినీ అబ్బురపరిచే బ్యూటీ అనుష్క శెట్టి. అరుంధతి సినిమాతో స్టార్ హీరోయిన్‌గా టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక స్థానం లిఖించుకున్న ఈమె దేవసేన, రుద్రమదేవి, భాగమతి వంటి పాత్రలతో ప్రేక్షకులను కట్టిపడేసింది. ఇందులో భాగమతి సినిమా 2016లో వచ్చింది. ఈ మూవీకి సీక్వెల్ రాబోతుందని కొన్నేళ్లుగా రూమర్లు వినిపిస్తూనే ఉన్నాయి తప్ప ఏదీ కార్యరూపం దాల్చలేదు.ఇన్నాళ్లకు భాగమతి సీక్వెల్‌పై దర్శకుడు అశోక్ స్పందించాడు. జాతీయ మీడియాతో మాట్లాడుతూ.. భాగమతి సీక్వెల్‌లో అనుష్క మరింత పవర్‌ఫుల్ రోల్‌లో కనిపించనుందని చెప్పాడు. ఇప్పటికే ప్రీప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయన్నాడు. 2025లో సీక్వెల్ సెట్స్‌పైకి వెళ్తుందన్నాడు. యూవీ క్రియేషన్స్ బ్యానర్‌లో సినిమా నిర్మిస్తుందని తెలిపాడు. ఈ విషయం తెలిసి స్వీటీ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు.గతేడాది మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి మూవీతో అలరించిన అనుష్క ప్రస్తుతం ఘాటి సినిమా చేస్తోంది. క్రిష్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీని యువీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లు నిర్మిస్తున్నాయి. అలాగే మలయాళంలో తొలిసారిగా కథనార్- ద వైల్డ్ సోర్సరర్ అనే చిత్రంలో నటిస్తోంది.

ఆర్ఆర్ఆర్ హీరోయిన్ మూవీ..

బాలీవుడ్ భామ అలియా భట్ నటించిన తాజా చిత్రం జిగ్రా. ఈ సినిమా తెలుగులో కూడా రిలీజ్ అవుతోంది. ఈనెల 27న విడుదల కావాల్సిన జిగ్రా.. దేవర ఎంట్రీతో బాక్సాఫీస్ నుంచి తప్పుకుంది. ఈ చిత్రంలో వేదాంగ్ రైనా కీలక పాత్ర పోషిస్తున్నాడు. వాసన్ బాలా దర్శకత్వం వహిస్తున్నారు. ధర్మ ప్రొడక్షన్స్, ఎటర్నల్ సన్?షైన్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై కరణ్ జోహార్, అపూర్వ మెహతా, షహీన్ భట్, సౌమెన్ మిశ్రాతో పాటు ఆలియా భట్ కూడా నిర్మాత వ్యవహరిస్తున్నారు.తాజాగా ఈ మూవీ తెలుగు ట్రైలర్ విడుదల చేశారు. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ చేతుల మీదుగా ట్రైలర్ విడుదల చేశారు. జిగ్రా తెలుగు వర్షన్ థియేట్రికల్ హక్కులను ఏషియన్ సురేశ్ ఎంటర్‌టైన్?మెంట్ సంస్థ సొంతం చేసుకుంది. అక్టోబర్ 11న దసరా సందర్భంగా ఈ సినిమా విడుదల కానుంది. కాగా.. సినిమాలో భారీ యాక్షన్‌తో కూడిన స్టంట్స్ కూడా ఆలియా భట్ చేశారు. తన తమ్ముడిని రక్షించుకునేందుకు ఆమె చేసిన సాహసం ఎలాంటిదో ఈ చిత్రంలో దర్శకుడు చూపించారు. ఇప్పటికే విడుదలైన హిందీ ట్రైలర్‌పై చాలామంది బాలీవుడ్ ప్రముఖులు ప్రశంసలు కురిపించారు.

రాంచరణ్ అభిమానులకు ఐఫా టీం గుడ్‌న్యూస్..

ఆర్ఆర్ఆర్ సినిమాతో గ్లోబల్‌వైడ్‌గా అభిమానులను సంపాదించుకున్నాడు టాలీవుడ్ స్టార్ యాక్టర్ రాంచరణ్ (%=ఖుఎ జ్రష్ట్రుఱతీఖుఅ%). ఈ స్టార్ హీరో ప్రస్తుతం గేమ్ ఛేంజర్, ఆర్‌సీ 16 సినిమాల్లో నటిస్తోండగా.. గేమ్ ఛేంజర్ డిసెంబర్ 20న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. కాగా మెగా అభిమానులకు అదిరిపోయే గుడ్‌న్యూస్ ఒకటి బయటకు వచ్చింది.ప్రతిష్టాత్మక మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలో రాంచరణ్ మైనపు విగ్రహం (%ఔఖుఇ-హ్ఖ్బవ%) సందడి చేయనుంది. యూఏఈ రాజధాని అబుదాబిలో అంగరంగా వైభవంగా జరుగుతున్న ఐఫా (%XXఖీూ%-2024) అవార్డుల వేడుకల్లో ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. రాంచరణ్ పెట్ రైమ్ మైనపు విగ్రహం కూడా మ్యూజియంలో సందడి చేయనుండటం విశేషం. దీనికి సంబంధించిన ప్రోమో విడుదల చేసిన ఐఫా టీం.. ఇంతకీ లాంచ్ డేట్ ఎప్పుడనేది మాత్రం క్లారిటీ ఇవ్వలేదు. మొత్తానికి రాంచరణ్‌తోపాటు పెట్ రైమ్ మైనపు విగ్రహం కూడా రెడీ అవుతుండటం అభిమానులకు గుడ్‌న్యూస్ అనే చెప్పాలి. శంకర్ డైరెక్షన్‌లో రాబోతున్న గేమ్ ఛేంజర్‌లో కియారా అద్వానీ, అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. బుచ్చి బాబు సాన డైరెక్షన్‌లో రాబోతున్న ఆర్‌సీ 16 స్పోర్ట్స్‌డ్రామా బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతోంది. బాలీవుడ్ భామ జాన్వీకపూర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.



Printed And Published By Bakka Ravinder,on Behalf of Daily Report Publications And broadcasting News, Sangareddy Municipality, Ganesh Nagar
HNo 3-11/ Sangareddy District Telangana state , Editor. B. shirisha print code TELTEL.2019/082422 , Cell 8501919707